## క్లుప్తంగా

### ఆర్థిక సాయం



బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్‌కు చెందిన అత్కూరి సిద్దయ్య మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 10 వేలను అందించారు. ఆయన వెంట నాయకులు మిన్నాలపురం కనుకయ్య, కరికె కర్ణాకర్, చెట్టె అయిలయ్య, రాములు, రాంరెడ్డి, కనకాచారి, యాదగిరి, కట్ట మల్లయ్య, సిద్దయ్య, నాగరాజు, మహేష్‌రెడ్డి, అంజి, వెంకటయ్య, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ జఫర్‌గఢ్ గ్రామ అధ్యక్షుడిగా రాజయ్య



జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ గ్రామ కాంగ్రెస్ నూతన అ ధ్యక్షుడిగా నీలం రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత కాలం నుంచి రాజయ్య కాంగ్రెస్‌లో చురుకై న కార్యకర్తగా పనిచేస్తున్నాడు. ఆయన సేవలను గుర్తించి పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా నాయకులు అన్నెబోయిన భిక్షపతి, ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్‌లో చేరిక

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన సీపీఐ జిల్లా నాయకులు కూరపాటి విజయ్‌కుమార్‌తో పాటు రఘునాథ్‌పల్లికి చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో గురువారం చేరారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు అన్నెబోయిన భిక్షపతి, మంచాల ఎల్లయ్య, మద్రి రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ఆకర్షితులై చాలామంది కాంగ్రెస్‌లో చేరువుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, మామిడాల సోమనారాయణ, రాజేందర్, బాబు, ఎల్లయ్య, లక్ష్మణ్, భగత్, నాగరాజు, ప్రశాంత్, నక్క నవీన్, చిలువేరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీలపై అవగాహన కలిగి ఉండాలి

చిల్పూరు : కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో గురువారం ప్రజాపాలన ఆరు గ్యారంటీలపై జిల్లా కలెక్టర్, పౌరసంబంధాల శాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలనపై కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు పిన్నమల్ల గద్దర్, సాంబయ్య, బాలయ్య, శ్రీనివాసులు, చిరంజీవి, సంపత్‌కుమార్, ఎడవెల్లి విజయ, పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, యశ్వంత్‌రెడ్డి, గట్టయ్య, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పురాతన విగ్రహం లభ్యం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి గురువారం పిల్లర్ గుంతలు తీస్తుండగా పురాత విగ్రహం బయటపడింది. రాయిపై నాగుపాము పడగ, పాదాలు ఉన్నాయి. ఆ స్థలంలో ఇంతకు ముందు గుడి ఉండవచ్చని స్థానికులు అంటున్నారు.

### కంటి సమస్యలను అశ్రద్ధ చేయకూడదు



బచ్చన్నపేట : ప్రతి వ్యక్తికి కళ్లు ప్రధానమైనవని వాటి విషయంలో అశ్రద్ధ చేయకూడదని కట్కూర్ సర్పంచ్ మూసిని సునీత, క్యాంపు కో ఆర్డినేటర్ వంశీ అన్నారు. గురువారం గ్రామంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హన్మకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ కళ్ల ఎర్రబడినా, నీరు వచ్చినా వైద్యపరీక్షలను చేయించుకోవాలని అన్నారు. దాదాపు 100 మంది కంటి పరీక్షలను చేయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆచార్య, క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాహితమే ధ్యేయంగా పాటుపడాలి

● కలెక్టర్ శివలింగయ్య



దేవరుప్పల : బంజరలో మహిళ ఇచ్చిన దరఖాస్తును పరిశీలిస్తున్న కలెక్టర్

అధికార యంత్రాంగం ప్రజాహితమే ధ్యేయంగా పాటుపడాలని కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం మండల పరిధి బంజరలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ గిరిజన మహిళ దరఖాస్తు అందజేయగా పథకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ సుహాసిని, డీఎస్‌ఓ రోజారాణి, డీఈఓ రాము, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీఓ టి.సురేష్‌కుమార్, ఆర్‌ఐ రాజు ఉన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ కొందరు దరఖాస్తులను జిరాక్స్ తీసుకువస్తుండగా గమనించారు. జిరాక్స్‌లు వద్దని, గ్రామాలకు అవసరమైన ఫారాలు అందజేస్తామన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి మాట్లాడుతూ కార్డు లేకున్నా రెండు కుటుంబాలు ఉంటే ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ సుహాసిని, ఏసీపీ సీతారాం నెల్లుట్లలో దరఖాస్తు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట లత, వినయలత, తదితరులు ఉన్నారు. – సాక్షి,నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్ : చంద్రుతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్



తరిగొప్పుల : దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్



నర్మెట : బొమ్మకూర్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్



జఫర్‌గఢ్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ



చిల్పూరు : మాట్లాడుతున్న కోర్నిలియస్ మూర్తి



దేవరుప్పల : మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి



లింగాలఘణపురం: కుందారంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఏసీ సుహాసిని



బచ్చన్నపేట : ప్రజాపాలనలో దరఖాస్తులను తీసుకుంటున్న అధికారులు



రఘునాథపల్లి : మాట్లాడుతున్న తహసీల్దార్



పాలకుర్తి : దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు



జనగామ రూరల్ : పెంబర్తిలో నివేదిక చదువుతున్న ఆంజనేయులు

## ప్రజలకు ఇబ్బంది కలుగకూడదు



దరఖాస్తులను పరిశీలిస్తున్న సీఈఓ అనిల్‌కుమార్

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజాపాలన కార్యక్రమాన్ని జనగామ ఆర్డీఓ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ దరఖాస్తు దారులకు ఫారాలను నింపే సమయంలో వారికి ఎలాంటి సందేహాలు వచ్చినా వాటిని తీర్చాలన్నారు. దరఖాస్తులను తీసుకోవడానికి చివరి గడువు ఏదీ లేదని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఆ కార్యక్రమంలో డీఏఓ వినోద్‌కుమార్, మండల స్పెషలాఫీసర్లు ఇస్మాయిల్, కృష్ణ, ఎంపీడీఓ రఘురామకృష్ణ, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుతో భూసారం పెంపు



చిరుధాన్యాలు పంపిణీ చేస్తున్న లోడీ సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి

తరిగొప్పుల : రైతులు ఎక్కువగా వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటల సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారని, చిరుధాన్యాల పంటల సాగుతో భూసారం పెరుగుతుందని లోడి సాంఘిక సేవా సంస్థ మండల కోర్డినేటర్ కోడం సత్యనారాయణ అన్నారు. సంస్థ డైరెక్టర్ బాలశౌరి సూచన మేరకు మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం గురువారం మండలంలోని బొత్తలపర్రె శివారు చింతలతండా, బొడ్రాయి తండా గ్రామాల రైతులకు చిరు ధాన్యాల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. పెసరు, శనగ, పచ్చజొన్న, నువ్వులు, ఉలవల విత్తనాలను అందజేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ వర్మికంపోస్టు ఎరువులు నల్లరేగడి, పశువుల పెంట, గొర్రెల ఎరువు, కోడిపెంట వంటి ఎరువులు వినియోగించి చిరు ధాన్యాలు పండించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి



ఆలయంలో అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకుంటున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నూతనంగా భక్తుల కోసం నిర్మించే వసతి గదులు, గోశాల నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం వివరాలను అధికారును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్, ఇతర సామగ్రి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, అర్చకులు డీవీఆర్‌శర్మ ఉన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రమేష్

కొడకండ్ల : ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి నర్సింగాపురం గ్రామానికి వచ్చిన మామిడాల యశస్వినిరెడ్డిని గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రజాపాలనలో పాల్గొనేందుకై వచ్చిన ఎమ్మెల్యేను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, కప్పల రంగయ్య, యాకన్న, సోమన్న తదితరులు ఘనంగా సన్మానించారు.

# ప్రజాపాలనలోనే అన్ని సదుపాయాలు

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలనతో ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోపాలపురంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సర్పంచ్ రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజా పాలనలో ప్రజల వినతులను తీసుకునే కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు కావల్సిన పనులన్నీ పూర్తి చేయడానికి వారం రోజుల్లో తమ వినతిని దరఖాస్తు ఫారం ద్వారా అప్పగించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. గ్రామసభల్లో భాగంగా మొదటి రోజున స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, నర్మెట, జఫర్‌గఢ్, రఘునాథపల్లి, బచ్చన్నపేట, చిల్పూరు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని అన్ని గ్రామాల్లో గురువారం గ్రామసభలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తులను తీసుకోవడలో అధికారులు చిత్తశుద్ధితో, సంయమనంతో పనిచేయాలన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మొదటి రోజున లాంఛనంగా ప్రారంభించారని, జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. గ్రామసభలను ఉన్నతాధికారులు పరిశీలించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో, ఆయా మండల కేంద్రాల్లో, గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పార్టీ జెండాలను ఎగురవేశారు. జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం గతంలో కాంగ్రెస్ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి సోనియమ్మ, పీవీ, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఎంతగానో కృషి చేశారని అన్నారు. కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి,నెట్‌వర్క్



జనగామ రూరల్ : పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



స్టేషన్ ఘన్‌పూర్ : ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నర్మెటలో...



పాలకుర్తి : కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

# జీతాలు చెల్లించాలని వినతి



జనగామ రూరల్ : వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు



బచ్చన్నపేట: నాయబ్ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

జనగామ రూరల్: వీఆర్‌ఏల నుంచి వచ్చిన జూనియర్ అసిస్టెంట్లు, ఓఎస్‌లు, చామన్‌లకు జీ తాలు అందించాలని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వేతనాలు వచ్చే వరకు విధులకు హాజరు కాలేమని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉద్యోగులు ఉమా మహేశ్వరి, సూర్యప్రకాష్, మహేశ్వరీ, రామకృష్ణ, శ్రీనివాస్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

బచ్చన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జీతాలు అందడం లేదని పలువురు తెలిపారు. గురువారం విధులకు హాజరు కాబోమని వినతిపత్రాన్ని నాయబ్ తహసీల్దార్ ఖాసీంకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్‌ఏల నుంచి ప్రమోషన్‌పై రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లు, ఓఎస్‌లు, చైన్‌మెన్లుగా గత ఐదు నెలల నుంచి విధులను నిర్వర్తిస్తున్నామని అన్నారు. జీతాలు లేక కుటుంబ పోషణ భారమైందని అప్పులు చేసి మరీ విధులను నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో జి. శ్రీనివాస్, యు.సరిత, జి. రాజపోషయ్య, జే. రవి, ఆర్. రజిత, కే. గంగాస్వప్న, ఎం. సులోచన, జి. సువర్ణ, జి.ఉప్పలయ్య పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తాగునీరు అందించాలి



పాఠశాలలో వృథాగా ఉన్న తాగునీరు అందించే ఫిల్టర్ రూం, ట్యాంకులు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పైప్ కనెక్షన్ లేక తమకు తాగునీరు అందడం లేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్‌కు చెందిన వైటెక్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ. 80 వేల విలువ గల ట్యాంకులతో పాటు ఒక గదిలో వాటర్‌ఫిల్టర్‌లను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు తాగునీరు, అలాగే వాష్‌కోసం నీరు ఎంతో ఉపయోగంగా ఉండేది. ఇటీవల కాలువల నిర్మాణంలో భాగంగా తవ్వకాల్లో పైప్‌లైన్ పగిలిపోయింది. అప్పటి నుంచి తాగునీరు లేక ఇంటి వద్ద నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. ఈవిషయంపై గ్రామ పంచాయతీ వారికి కూడా తెలిపామని హెచ్‌ఎం సంపత్ తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



జనగామ: 20వ వార్డు సభలో లబ్ధిదారులకు దరఖాస్తు అందజేస్తున్న కొమ్మూరి

జనగామ/జనగామ రూరల్/బచ్చన్నపేట: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా గురువారం జనగామ పట్టణంలోని 2, 11, 20, 22వ వార్డు, జనగామ మండల పరిధి పెంబర్తి, వడ్లకొండ, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ సర్కారరు పోయి ప్రజాపాలన అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తమ పార్టీ చిత్తశుద్ధితోనే ఉంటుందని చెప్పారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆరు గ్యారంటీ పథకాల అమలు చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కొమ్మూరి వెంట కౌన్సిలర్లు జూకంటి లక్ష్మీశ్రీశైలం, వంగాల కల్యాణిమల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, ధర్మగోవర్ధన్‌రెడ్డి, ఉడుత రవియాదవ్, బండారు శ్రీనివాస్, బనుక శివరాజ్‌యాదవ్, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మోర్తాల ప్రభాకర్, డీఏఓ వినోద్‌కుమార్, ఎంపీడీఓ రఘురామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో సర్పంచ్ ప్రసవం



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన సర్పంచ్ రాములమ్మ

పాలకుర్తి టౌన్: నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో చీమలబాయి తండాకు చెందిన సర్పంచ్ రా ములమ్మ ప్రసూతి అయ్యా రు. జన్మించిన పాప, తల్లి రాములమ్మ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. గురువారం సర్పంచ్‌ను వైద్యాధికారులు డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రశాంత్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవీందర్, డాక్టర్ రవి రాథోడ్, డాక్టర్ స్పందన, సీహెచ్‌ఓ రాజమ్మలు పరిశీలించారు.